# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

బుధవారం 4 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 4, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు : 12
PAGES




దిలావర్‌పూర్ మండలంలోని గుండంపెల్లి వద్ద పూర్తయిన పంప్‌హౌస్



డెలివరీ సిస్టర్న్ వద్ద ట్రయల్ రన్‌ను పరిశీలిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, కలెక్టర్ వరుణ్ రెడ్డి(ఫైల్)

.. మధ్యపేజీలో



# గంగనీళ్ల జాతర

## నేడు శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్న కేటీఆర్

- రైతన్నలకు అంకితం చేసి నీటిని విడుదల చేయనున్న ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు
- దిలావర్‌పూర్ మండలంలోని గుండంపెల్లిలో రూ.714 కోట్లతో ప్యాకేజీ-27 పనులు
- నిర్మల్ నియోజకవర్గంలో గల 99 గ్రామాల్లోని 50 వేల ఎకరాలకు సాగు నీరు
- రెండు దశాబ్దాల కల సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో సాకారం
- అన్నదాత కండ్లలో ఆనందం.. మంత్రి అల్లోలకు అండగా ఉంటామని వ్యాఖ్య

**గంగనీళ్ల ఎత్తిపోతల జాతరకు వేళయింది.** రెండు దశాబ్దాల నిర్మల్‌వాసుల కల సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో సాకారం కానుంది. మహా పోచమ్మ గంగనీళ్ల జాతరకు ముందే గోదావరి నదీ జలాలు ఎత్తిపోయనుండడంతో అన్నదాత కండ్లలో ఆనందం వెల్లివిరుస్తున్నది. దిలావర్‌పూర్ మండలంలోని గుండంపెల్లి వద్ద నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ నంబర్ 27ను నేడు(బుధవారం) బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్.. ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) ప్రారంభించనున్నారు. శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి ఎత్తిపోతల పథకాన్ని రూ.714 కోట్లతో నిర్మించగా.. 99 గ్రామాల్లోని దాదాపు 50 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నది. 20 ఏండ్లుగా ఒకే పంటకు పరిమితమైన భూముల్లో ఇక మూడు పంటలు రానుండగా, అన్నదాతల సంతోషానికి అవధుల్లేకుండా పోతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, నిర్మల్ నియోజకవర్గ రైతులకు సాగు నీరందేలా చేసిన సీఎం కేసీఆర్‌కు రైతన్నలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

*- నిర్మల్, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ)*

# జలాల వేడుకకు జననేత

- నేడు నిర్మల్ జిల్లాలో ఐటీ, మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ పర్యటన
- ప్యాకేజీ-27 ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్న మంత్రి
- పాక్‌పట్లలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన
- ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సభ

**జననేత, యూత్ ఐకాన్,** ఐటీ, మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) బుధవారం నిర్మల్ జిల్లాలో పర్యటించనున్నారు. అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి రూ.1,157 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మంత్రి కేటీఆర్ **ఉదయం 9.50 గంటలకు** హెలీకాప్టర్ ద్వారా చేరుకొని ప్యాకేజీ 27 ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌ను ప్రారంభిస్తారు. **11.10 గంటలకు** సోన్ మండలంలోని పాక్‌పట్లలో రూ.250 కోట్లతో నిర్మించనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులకు శంకుస్థాపన చేస్తారు. **మధ్యాహ్నం 12.15 గంటలకు** నిర్మల్ పట్టణంలో రూ.10.15 కోట్లతో నిర్మించనున్న సమీకృత మార్కెట్‌కు.. రూ.62.50 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రూ.50 కోట్ల నిధులతో నిర్మల్ పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతోపాటు ఇతర మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో **మధ్యాహ్నం 12.55 గంటలకు** ప్రగతి నివేదన సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం హైదరాబాద్ తిరిగి వెళ్తారు.

*- నిర్మల్, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ)*

మధ్యపేజీలో



నిర్మల్‌లో నిర్వహించే బహిరంగ సభకు ముస్తాబైన వేదిక

# ఆయిల్ పామ్.. ఉపాధికి ఊతం..

.. మధ్యపేజీలో

- మందమర్రిలో 70 ఎకరాల్లో ఫ్యాక్టరీ
- భూమిపూజ చేసిన మంత్రి కేటీఆర్
- మొదటి విడుతలో మిల్.. రెండో దశలో రిఫైనరీ..
- ఏడాదిలోగా పరిశ్రమ ప్రారంభించేందుకు చర్యలు
- ప్రత్యక్షంగా 500 మందికి, పరోక్షంగా 1000 మందికి ఉపాధి

పామాయిల్ ఫ్యాక్టరీకి పునాది రాయి వేస్తున్న మంత్రి రామన్న, విప్ సుమన్(ఫైల్)



**నల్లబంగారానికి నెలవైన మందమర్రి..** మరో అద్భుతానికి వేదికైంది. ఈ నెల 1న మంత్రి కేటీఆర్ శంకర్‌పల్లిలోని 70 ఎకరాల్లో పామాయిల్ ఫ్యాక్టరీ పనులకు భూమి పూజ చేయగా, ప్రాధాన్యం సంతరించుకున్నది. రూ. 500 కోట్లతో ఈ పరిశ్రమ ఏర్పాటు చేస్తుండగా, ఏడాదిలోగా మిల్‌ను ప్రారంభించి.. ఆపై రిఫైనరీని పూర్తి చేసేందుకు మ్యాట్రిక్స్ యాజమాన్యం కసరత్తు చేస్తున్నది. ఈ ఫ్యాక్టరీ అందుబాటులోకి వస్తే మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల రైతాంగానికి లాభం చేకూరడంతోపాటు లోకల్ బ్రాండ్‌తో పామాయిల్ మార్కెట్‌లోకి రానుండగా.. సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.

*- మంచిర్యాల, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*